# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్   సంపుటి : 1   సంచిక : 27   సోమవారం 09- 9-2024   పేజీలు : 4   వెల రూ.- 3


# యూట్యూబ్ ఛానల్ లపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



**మనవెలుగు** ముస్తాబాద్ 08 సెప్టెంబర్ రాజన్న సిరిసిల్ల ఆర్సి ఇన్చార్జి దినేష్ ఎట్లైపోయిందంటే.. అసలు కంటే కొసరోళ్లది ఎక్కువై పోయింది. ఎవరు ఏ ట్యూబో తెలుస్త లేదు. ఇలాంటి ట్యూబులోళ్లు ఎక్కడికంటే అక్కడికి వెళ్లిపోయి ఏదిపడితే అది మాట్లాడితే.. అక్కడున్న ప్రజలు ఏమన్నా అంటే.. చూశారా జర్నలిస్ట్ లపై దాడి అంటున్నారు. జర్నలిస్ట్ లు అనే పదానికి డెఫ్నిషన్ ఏంటో మీరు డిసైడ్ చేయండి. మేమెవర్ని జర్నలిస్ట్ లు గా చూడాలో మీరు చెప్పండి. ఎవరికి తోస్తే వాడు ఓ ట్యూబ్ పెట్టుకుని, ఆ ట్యూబ్ లో పెట్టుకుని, మెడలో పట్టీ వేసుకుని, నేను ఓ ట్యూబ్, ఓట్యూబ్ లో జర్నలిస్ట్ ని అని బయలుదేరితే, వారు వ్యవహరించే విధానాన్ని బట్టి ప్రజలు వ్యవహరిస్తారు, ఏది పడితే అది, మధ్యలోనే అడ్డం దొడ్డం మాట్లాడి ఏదైనా ఏమైనా అంటే.. చూశారా జర్నలిస్ట్ ల మీద దాడి అంటారు..” అంటూ యూట్యూబ్ ఛానెళ్లు, ఆ ఛానెళ్లలో ఉండే జర్నలిస్ట్ లపై హాట్ కామెంట్స్ చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఈరోజు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి సంబంధించి అర్హులకు భూమి పత్రాలు పంపిణీ చేశారాయన. ఈ సందర్భంగా కొంతమంది చేసే పనులతో జర్నలిస్ట్ లందరికీ చెడ్డపేరు వస్తుందని అన్నారు. జర్నలిస్ట్ లు అనే పదానికి ఉన్న అర్థాన్ని కొందరు మార్చేస్తున్నారని చెప్పారు రేవంత్ రెడ్డి. ఎందుకీ ప్రస్తావన..?
ఆమధ్య తెలుగు స్క్రైబ్ అనే యూట్యూబ్ ఛానెల్ కి సంబంధించిన ఇద్దరు మహిళా జర్నలిస్ట్ లు సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ కి వెళ్లారు. అక్కడ రైతు రుణమాఫీ ఎలా జరిగింది అనే విషయంపై స్థానికుల ఇంటర్వ్యూలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. కెమెరాల్లోని మెమరీ కార్డ్ లు తీసుకోవడం, సెల్ ఫోన్లు లాక్కోవడంతో గొడవ మొదలైంది.


కాంగ్రెస్ నేతలు తమపై దాడి చేశారంటూ జర్నలిస్ట్ లు పోలీస్ స్టేషన్ కి వెళ్లారు, కేసులు కూడా నమోదయ్యాయి.

ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. పరోక్షంగా ఈ గొడవపై ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఆ ట్యూబ్ లు, ఈ ట్యూబ్ లంటూ.. యూట్యూబ్ ఛానెళ్లపై సెటైర్లు పేల్చారు.


మిగతా 2లో


## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

### అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు



హైదరబాద్ సెప్టెంబర్ 08 **మనవెలుగు** స్టేట్ బ్యూరో.తెలంగాణ లో చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016 లోని షెడ్యూల్ ‘ఈ’ ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా గతములో విభజించడం సరికాదని ఆ జీవోని కోర్టు చెల్లదని పేర్కొంది. 2016 లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ‘చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి’ అని ఆదేశించింది.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై రేపే తీర్పు




## ప్రతి రైతుకి రుణ మాఫీ చేస్తాం

# అధైర్యపడకండి.

హైదరబాద్ సెప్టెంబర్ 08**మనవెలుగు**
చార్మినార్ న్యూస్ స్టేట్ బ్యూరో. 2లక్షల దాటిన రైతులకు కూడా రుణ మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి సిఎం తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు రుణమాఫీ కాక ఆందోళన చెందుతున్నారు , కొంత మంది అధికారులు ఒళ్ళు దెగ్గర పెట్టుకొని పని చెయ్యాలి, రైతులకు అర్ధం అయ్యేలా చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది,
మా ప్రభుత్వం రైతుల పక్షం, కచ్చితంగా నూటికి నూరుశాతం అన్న విధంగా 2లక్షల రుణమాఫీ చేస్తాం, ప్రతి రైతుకి ఇందిరమ్మ రాజ్యం అందిస్తాం ఎవ్వరూ అధైర్య పడవలసిన అవసరం లేదు.












మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 9 సెప్టెంబర్2024

# మట్టి దోపిడి కారణంగానే బుడమేరు వాగుకు వరద పోటు

(మొదటి పేజి (తరువాయి)

ఆయన పేర్కొన్నారు.గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..
నందివాడ మండలంలో ప్రతి ఊరు ముంపు బారిన పడి నష్ట పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు రోజులుగా ముంపులోనే ఇళ్లు, పొలాలు ఉన్నాయన్నారు. 12వేల మందికిపైగా ప్రజలు పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నారని తెలిపారు. ఇంకెన్ని రోజులు ఈ వరద కష్టాల్లో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వరద నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని స్పష్టం చేశారు.

బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పందిస్తూ..
ఎప్పుడు లేని దారుణమైన పరిస్థితులను ప్రస్తుతం చూస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు నాబార్డు నిధులతో బుడమేరు వాగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుక చర్యలు తీసుకుంటామన్నారు. పంట, ఆస్తి నష్టం జరిగినా ప్రతి ఒక్కరికి మెరుగైన నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపడతామన్నారు.

# యూట్యూబ్ ఛానల్ లపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

(మొదటి పేజి (తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్ట్ ల వాట్సప్ గ్రూపుల్లో సర్కులేట్ అవుతున్నాయి. యూట్యూబ్ ఛానెల్లపై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలంటూ వీడియోని ఫార్వార్డ్ చేస్తున్నారు. ఇటీవల యూట్యూబ్ ఛానెళ్లు ఎక్కువైపోవడం, ఎవరికి వారే కొత్త ఛానెల్ పెట్టుకుని, వాటికి ఎడిటర్ కమ్ రిపోర్టర్ గా చెలామణి కావడం, ఐడీ కార్డ్ లు ప్రింట్ చేయించుకోవడంతో అసలు జర్నలిస్ట్ లు ఎవరో తెలియడం లేదనే వాదన ఉంది. ఏ నియోజకవర్గ కేంద్రంలో అయినా ప్రెస్ మీట్ అంటే దాదాపు 50కి పైగా లోగోలు కనపడతాయి. వీరిలో ఎంతమంది నిజమైన జర్నలిస్ట్ లు..? చదువు లేకపోయినా, రాయడం రాకపోయినా ఎంతమంది ఐడీకార్డ్ లు మెడలో వేసుకుని కనపడుతున్నారనే వాదన వినపడుతోంది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని కొంతమంది మెయిన్ స్ట్రీమ్ మీడియా జర్నలిస్ట్ లు ఎక్కువగా వైరల్ చేస్తున్నారు.

# గణేశ్ మండపాలకు చలాన్లు ఎందుకు?

## హెూంమంత్రి అనితపై హీరోయిన్ ఫైర్.

ఏపీ సెప్టెంబర్ 08 చార్మినార్ న్యూస్ ప్రతినిధి.
ఏపీలో గణేశ్ మండపాల్లో మైక్ పర్మిషన్కు, విగ్రహం ఎత్తును బట్టి చలాన్లు కట్టాలని హెూంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలపై హీరోయిన్, బిజెపి నేత మాధవీలత మండిపడ్డారు.అనితక్కా.. ఏంది నీ తిక్క. ఈ కూటమిలో మా పార్టీ ఉన్నప్పటికీ తప్పును ఖండిస్తా. ప్రతి వాళ్లకూ హిందూ పండగలపై పడి ఏడవడం తప్ప పనిలేదా? మైక్ పర్మిషన్కు రూ,100, విగ్రహాలకు రూ,350 ఇవ్వాలా..? ఇదేమి కొత్త పద్ధతి అని నిలదీశారు హెూమ్ మంత్రి అనితని.

# కాంగ్రెస్‌లో చేరిన వేళ..

## బజరంగ్ పునియాకు బెదిరింపులు!

ఛండీగఢ్: భారత స్టార్ రెజ్లర్, కాంగ్రెస్ నేత బజరంగ్ పునియా కు బెదిరింపు సందేశాలు వచా యి. హరియాణా ఎన్నికల వేళ హస్తం పార్టీలో చేరిన రోజుల వ్యవధిలోనే ఈ వ్యవహా రం చోటుచేసుకోవడం గమ నార్హం .దీనిపై సోనిపత్‌లోని బహాల్ ఘఢ్ పోలీస్ స్టేషన్‌లో పునియా ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాంగ్రెస్ నుంచి వైదొలగాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని అందులో హెచ్చరించినట్లు ఉందనే వాదనలపై పోలీసులు స్పందిస్తూ.. ఈ విషయం ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని తెలిపారు.భూపిందర్ సింగ్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు: బ్రిజ్ భూషణ్
వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియాలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. దిల్లీలో ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా కప్పుకొన్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. ఈ క్రమంలోనే హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా స్థానం నుంచి వినేశ్‌ను బరిలో దించగా.. పునియాను ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వర్కింగ్ ఛైర్మన్‌గా నియమించింది. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే.. వీరిద్దరూ భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# ప్రకాశం బ్యారేజీ గేట్లు పరిశీలించిన సీఎం చంద్రబాబు

విజయవాడ: ప్రకాశం బ్యారేజీ గేట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు.గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లను పరిశీలించారు. కృష్ణానది ప్రవాహం గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుంచి భారీగా ప్రవాహం వస్తుందని ఇంజినీర్లు సీఎంకు వివరించారు. కౌంటర్ వెయిట్ల నిర్మాణంలో కృషి చేసిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్ఠతకు నివేదిక ఇవ్వాలని సీఎం కోరారని కన్నయ్య నాయుడు తెలిపారు. డ్యామ్‌కు, గేట్లకు ప్రమాదం జరగకుండా.. ప్రవాహానికి అడ్డుగా ఉన్న నాలుగు బోట్లు తీయాల్సిన అవసరముందన్నారు.

# హైదరాబాద్‌లో వర్షం.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చైతన్యపురి, చంపాపేట్, మలక్‌పేట్, నాంపల్లి, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, జూబ్లీహిల్స్, బోరబండ, మధురానగర్, జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది.

# 'ఆజాద్‌కు అంత సీన్ లేదు.. కశ్మీర్‌లో విజయం మాదే'

'ఆజాద్‌కు అంత సీన్ లేదు.. కశ్మీర్‌లో విజయం మాదే' శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్నికల్లో గెలుపు మాది అంటే.. లేదు మాదే అంటున్నారు. ఇక, తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా ఆసక్తికర కామెంట్స్ చేశారు.జమ్మూకశ్మీర్‌లో గులాం నబీ ఆజాద్ ఏర్పాటు చేసిన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు తారిక్ హమీద్ కర్రా ఆదివారం ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా..'గులాం నబీ ఆజాద్ ఏర్పాటు చేసిన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీకి భవిష్యత్తు లేదన్నారు.

అలాగే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ -ఎన్‌సీ కలిసి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో.. ఈ ఎన్నికలు ప్రభుత్వ ఏర్పాటు గురించి మాత్రమే కాదన్న ఆయన.. రాష్ట్రహెూదా, అసెంబ్లీ అధికారాల పునరుద్ధరణ కోసమేనని తెలిపారు. అలాగే, సీఎం పదవి నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకే దక్కుతుందా? అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ..

ఎన్నికల వేళ ఇలాంటి ఊహాగానాలు సరికాదన్నారు. అయితే, కశ్మీర్‌లో త్వరలో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్–నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు కలిసి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

# నేను గెలిస్తే.. వాళ్లు జైలుకే: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్

న్యూయార్క్: అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ఓవైపు హెూరాహెూరీగా దూసుకువెళ్తోంది. మరోవైపు.. సెప్టెంబర్ 10న జరిగే డిబేట్‌కు ఇరు పార్టీల అభ్యర్థులు మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ 'ఎక్స్' వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్షుడిగా గెలిస్తే.. ఎన్నికల సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినవారిని జైలుకు పంపుతానని హెచ్చరించారు.'నేను గెలిస్తే మోసం, అధ్యక్ష ఎన్నికల సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినవాళ్లు చట్టపరంగా పూర్తిస్థాయిలో విచారణ ఎదుర్కొంటారు. అంతే కాకుండా దోషులుగా తెలితే.. దీర్ఘకాల జైలు శిక్షలు కూడా అమలు చేస్తాం. ఈ విషయంలో మాత్రం న్యాయ ప్రక్రియలో ఎటువంటి దుర్వినియోగం జరగనివ్వను. కచ్చితంగా కఠినమైన శిక్షలను అమలు చేస్తాం.దయచేసి జాగ్రత్త వహించండి.. ఈ చట్టపరమైన చర్యలు అందరికీ వర్తిస్తాయి. న్యాయవాదులు, రాజకీయ నాయకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అవినీతి ఎన్నికల అధికారులకు వర్తిస్తుంది. ఇంతకుముందు చూడని విధంగా అక్రమాలకు పాల్పడినవాళ్లను వెతికిమరీ విచారించి, శిక్షలు విధిస్తాం" అని ట్రంప్ అన్నారు. ఎన్నికల వేళ ట్రంప్ చేసిన హెచ్చరికలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ట్రంప్ హెచ్చరిక వ్యాఖ్యల ప్రకారం ఆయన రెండోసారి అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే కచ్చితమైన అధ్యక్ష కార్యాలయాన్ని ప్రతీకారం తీర్చుకోవటం కోసమే వినియోగించుకుంటారేమో అని రాజకీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక.. 2020 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించేందుకు అక్రమ, మోసపూరిత చర్యలకు పాల్పడినట్లు ఆధారాలు లభించకపోవటం గమనార్హం. గత ఎన్నికల్లో ట్రంప్ ఆయన అమలు చేసిన పరిపాన విధానాల వల్లే ఓడిపోయారని కోర్టులు, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధికారులు పేర్కొన్న విషయం తెలిసిందే.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై రేపే తీర్పు

హైదరాబాద్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై రేపు (సోమవారం)తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించనుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై ఆగస్టులో విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజ్వర్వ్ చేసింది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలకు స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తమ ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద్ కోర్టు తలుపు తట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడునెలల్లోపు స్పీకర్ అనర్హత వేటు వేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఇక.. పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావ్‌లపై అనర్హత వేటు వేయాలని కోరారు. సోమవారం వెలువడే తీర్పుపై అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల్లో ఉత్కంఠ నెలకొంది.




# మమతా బెనర్జీ ప్రభుత్వంలో కోట్లలో అవినీతి: బీజేపీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ జవహర్ సిర్కార్ రాజీనామా చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీకి సిర్కార్ రాసిన లేఖ ద్వారా.. అంత ర్గతంగా టీఎంసీలో సీఎం మమత అవినీతి, నియంతృత్వ విధానాన్ని తెలియాజేస్తోందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.సిర్కార్ లేఖ ద్వారా పశ్చిమ బెంగాల్‌లో అన్ని సంస్థల్లో కోట్లాది అవినీతి జరిగినట్లు తెల స్తోందని బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సీఎం దీదీ ప్రభు త్వంపై మండిపడ్డారు. అదేవి ధంగా ఆర్జీ కర్ ఆస్పత్రిలో జరిగిన జూనియర్ డాక్టర్ హత్యాచారం ఘటనపై సీఎం మమత ప్రాధాన్యత ఏంటో తెలియజేస్తోందని అన్నారు. ఈ ఘటనలో బాధితురాలికి న్యాయం జరగదని స్పష్టమవుతోందని తెలిపారు.
'జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసు విషయంలో న్యాయం జరుగుతుందన్న నమ్మకం సీఎం మమత ప్రభుత్వంలో లేదు. అయి నా ఇంకా టీఎంసీ నేతలు నిరసనక రులను వేధిస్తూ.. బెదిరింపులకు పాల్పడుతు న్నారు. ఇంకా మమతా బెనర్జీ సీఎంగా ఎందుకు కొనసాగుతున్నారు? ఆమె ఇంకా ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయటం లేదు? ఆమె రాజీనామా చేయకుండా కోల్‌కతా సీపీని, ఆర్జీకర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను ఎందుకు రక్షిస్తున్నారు?' అని అన్నారు.మరోవైపు.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జూనియర్ డాక్టర్ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు.

# బుడమేరు గట్లు ఎత్తు పెంచే పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



విజయవాడ: బుడమేరు గండ్లు పూడ్చిన ప్రాంతంలో గట్లు ఎత్తు పెంచే పనులను జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి పర్యవేక్షించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్ష సూచనలున్న నేపథ్యంలో గండ్లు పూడ్చిన దగ్గర గట్టు ఎత్తు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.పులివాగు నుంచి బుడమేరుకు వరద ప్రవాహం కొనసాగుతుండగా.. మరో వైపు వర్షం అడ్డంకిగా మారింది. గట్లను మరింత బలోపేతం చేయడానికి, బుడమేరు లోతు తెలుసుకునేందుకు మంత్రి నిమ్మల పడవలో ప్రయాణించారు. గట్టుపైనే ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీతో సమీక్ష చేస్తూ పనులు వేగవంతం చేస్తున్నారు.

# విశాఖలోని గోపాలపట్నంలో విరిగిపడుతున్న కొండచరియలు



గోపాలపట్నం: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విశాఖ నగరంలోని గోపాలపట్నంలో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రామకృష్ణనగర్ కాళీమాత గుడి దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. పలు ఇళ్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే గణపతి బాబు ఆదేశాల మేరకు అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిగతా ఇళ్లకూ ప్రమాదం పొంచి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. గోపాలపట్నంలో చాలా ఇళ్లు కొండవాలు ప్రాంతంలోనే ఉంటాయి. కొండదిగువన కూడా పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
సోమవారం 9 సెప్టెంబర్2024

# వరద బాధితులను ఆదుకుంటాం

– కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఖమ్మం ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 :
వరద బాధితులను ఆదుకుంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో మున్నేరు వరద బాధితులను ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పరామర్శించారు. దంసలా పురం, రాకాసి తండాలో తిరిగి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఓ ఫక్షన్ హాల్లో బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వరదల్లో కోల్పోయిన సామగ్రి, పుస్తకాలు సర్టిఫికెట్స్ అన్నీ వెంటనే అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# కాంగ్రెస్ పాలన రైతులకు శాపంగా మారింది

కాంగ్రెస్ పూటకో మాట మాట్లాడుతోంది హరీష్‌రావు



సిద్దిపేట ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 :
కాంగ్రెస్ పాలన రైతులకు శాపంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పూటకు ఒక మాట మాట్లాడుతుందని హరీష్ రావు విమర్శించారు. 9 నెలల్లో 475 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని హరీష్ అన్నారు. రుణమాఫీ కాలేదన్న బాధతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రని, రుణమాఫీ జరిగిందని రేవంత్ గొప్పలు చెప్పుకుంటున్నా రే తప్ప రుణమాఫీ జరిగితే రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతాయని హరీష్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కుటుంబ బంధాలు తెగిపోతున్నాయని కాంగ్రెస్ మాటలకు, చేతలకు పొంతన లేదని, రేషన్‌కార్డుతో సంబంధంలేకుండా రుణమాఫీ చేస్తామన్నారని హరీష్ గుర్తు చేసారు. సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్య అని రైతులను ప్రభుత్వం దగా చేస్తోందని హరీష్‌రావు విమర్శించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 :
వేమనపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్లకి సూచించారు. వేమనపల్లి మండలంలోని నీల్వాయి గ్రామంలో వేమనపల్లి మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి చెక్కులు నీల్వాయి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రభుత్వ అధికారులు బెల్లంపల్లి ఆర్డీవో మరియు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం కింద కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్ , వేమనపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# నిరసనలతో హోరెత్తుతోన్న కోల్‌కతా..

## విచారణకు సిద్ధమైన సుప్రీం

కోల్‌కతా: బెంగాల్ హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నెలరోజులుగా కోల్‌కతా నగరం నిరసనలతో హోరెత్తుతోంది. జూనియర్ డాక్టర్లే కాకుండా విద్యార్థులు మొదలు కుమ్మరి, రిక్షా కార్మికులు వేల సంఖ్యలో వీధుల్లోకి వచ్చి తమ నిరసనలను వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఇందుకు సంబంధించిన కేసుపై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు కూడా సిద్ధమైంది. సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం సెప్టెంబర్ 9న కోల్‌కతా ఘటనపై విచారణ చేపట్టనుంది.దక్షిణ కోల్‌కతాలో 40 పాఠశాలలకు చెందిన 4వేల మంది విద్యార్థులు దాదాపు రెండు కిలోమీటర్ల మేర మానవహారంతో నిరసన తెలియజేశారు.

# ఖమ్మంలో హై అలెర్ట్ ... ఇళ్లు ఖాళీ చేయిస్తున్న అధికారులు




ఖమ్మం ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 :
ఖమ్మం జిల్లాలో హైలెర్ట్ ప్రకటించారు అధికారులు. శనివారం రాత్రి నుంచి భారీ వర్షం కారణంగా ఖమ్మం దగ్గర మున్నేరు వరద ప్రవాహం 16 అడుగులకు చేరుకుంది. మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. గంటగంటకు మున్నేరు వరద ప్రవాహం పెరుగుతూ వస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. మైక్ ల ద్వారా ప్రజలకు పోలీసులు హెచ్చరిస్తున్నారు. వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మంత్రి సీతక్క ఆ జిల్లా అధికారులతో అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. వెంటనే మున్నేరు వరద పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. వారికి కావాల్సిన ఆహార, ఇతర ఏర్పాట్లను చూడలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు ఇచ్చారు.

**మరో రెండు రోజులు**

తెలంగాణలో రాబోయే రెండురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. గురువారం ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శుక్రవారం వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర – దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలో మీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని వాతావరణశాఖ ప్రకటించింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు పడతా యని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఈ మేరకు భారీ వర్షసూచన ఉన్న జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం ఆయన పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో యువత గంజాయి ,డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. నేడు ప్రపంచం మొత్తం కూడా మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో, కోరుట్ల నియోజకవర్గంలో సైతం మత్తు పదార్థాల వినియోగం పెరిగిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల నియంత్రణ కోసం ప్రత్యేక దృష్టి సారించి, వినియోగించు, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల విషయంలో ప్రజల్లో చైతన్యం మరింత రావాలని, యువతలో కూడా మార్పు రావాలని అప్పుడే మత్తు పదార్థాల వినియోగ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. సంబంధిత విభాగాల అధికారులు సైతం మత్తు పదార్థాల నివారణపై మరింతగా దృష్టి సారించాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామాలు , పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను మరింతగా చైతన్యం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా జరిగే నష్టాలను వివరించాలని కోరారు

అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రెండు లక్షల రుణమాఫీ పై వెంటనే స్పష్టత ఇవ్వాలి

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి




సూర్యాపేట ( మన వెలుగు ) సెప్టెంబర్ 08 :
సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ వరద సాయంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక వచ్చిన సమస్యలను పరిష్కరించక ప్రజలను గందరగోలంలోకి నె డుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలల పరిపాలనలో రైతు రుణమాఫీ పై అర్థం లేని స్పష్టతలేని నిర్ణయాలతో రైతన్నని గందరగోళంలోకి నేడుతున్నారు రుణమాఫీ 49 వేల కోట్లు చేస్తామని చెప్పి చివరికి 31,000 అని చెప్పి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి 18 వేల కోట్లు విడుదల చేసి రైతులకు పదివేల కోట్లు మాత్రమే చేరవేశారు. ముఖ్యమంత్రి మంత్రుల మాటలకు పొంతన లేదని రైతు రుణమాఫీ పై వెంటనే స్పష్టత ఇవ్వాలి. రెండు లక్షల పైన రుణం ఉంటే బ్యాంకులో కట్టాలని చెబితే రైతులు అప్పు సబ్బు చేసి రెండు లక్షల పైన ఉన్న రుణం కట్టారని ఇప్పటికి రెండు లక్షల రుణమాఫీ కాలేదుఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి రుణం కట్టొద్దని అనడం విడ్డూరంగా ఉంది ఇది తప్పించుకునే ప్రయత్నం బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు పెట్టి రెండు లక్షల పైన కడితేనే మాఫీ వస్తుందని చెప్పి రుణం కట్టించుకున్నారు ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి మోసం చేయడమే కాకుండా ప్రస్తుతం కూడా అధికారంలోకి వచ్చి మోసం చేయడం దేశ చరిత్రలో తెలంగాణలోనే ఇది ప్రథమం కరెంటు విషయానికి వస్తే ఇటీవల మా మిత్రుడు ఒకరు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇంటికి వెళితే అరగంటలో ఐదు ఆరుసార్లు పోయిందని మళ్లీ పాత పద్ధతిలో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం ఇంట్లో టీవీలు ఫ్రిజ్లు కాలిపోవడం ఆటోమేటిక్ జనరేటర్ల సైతం కాలిపోతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యక్తిగత అవసరా లకు మంత్రులు ముఖ్యమంత్రి ఆరాటపడుతున్నారు తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడంలో దృష్టి పెట్టడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించింది రైతులేనని రైతులు రుణమాఫీ రైతు భరోసా ఇస్తారని గ్రామాల్లో ఎక్కువగా రైతులు ఓట్లు వేసి నమ్మి గెలిపించారూ. రకరకాల మాటలతో రైతులను గందరగోళంలో పెడుతూ మోసం చేస్తుందని ఇప్పటికైనా రైతు రుణమాఫీ స్పష్టత ఇవ్వాలని ఎగ్గొట్టే ఆలోచన ఉంటే అది కూడా చెప్పాలి వానకాలం పెట్టుబడికి రైతులు అప్పుసప్పు చేసి పెట్టుబడి పెట్టారని వానాకాలం పంట చేతికి వచ్చే సమయం వస్తున్న నేటి వరకు రైతుభరోసా ఇవ్వలేదు. సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, ఆదిలాబాద్, ములుగు ప్రాంతాల్లో రైతులు పంట నష్టపో యారని వారికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలి వరద బాధితు లకు సాయం చేస్తున్నామని చెబుతున్న ఇప్పటి వరకు ఎలాంటి సాయం చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్చరికలు చేయకపోగా వరద ప్రాంతాలను ఆదుకోవడంలో బురద నిలిచిన ప్రాంతాల్లో బురదను తొలగించేందుకు చర్యలు తీసుకోలేదు ఎవరికి కావాలి పది వేలు మా ఇంట్లో వచ్చి అరగంట ఉంటే మా బాధ తెలుస్తుం దని ప్రజలు ఆవేదన చేస్తూరు

మంత్రులకు వెళ్లి ఆ ఇండ్లలో అరగంట నిలబడే దమ్ము ఉందా ప్రతిపక్షంగా మా బాధ్యత మేము నిర్వహిస్తుంటే మాపై దాడులు చేసి దూర్మార్గానికి పాల్పడ్డారు. రైతులంతా రుణమాఫీ అవుతుందని బ్యాంకులో రెండు లక్షల పైన కట్టారని ప్రస్తుతం 2 లక్షల పైన రుణమాఫీ కట్టవద్దని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్న రైతుకు బ్యాంకులో అప్పు ఎంతైనా ఉండొచ్చని ప్రభుత్వం ఇస్తామన్న రెండు లక్షల రుణమాఫీ వెంటనే బ్యాంకులో జమ చేయాలని అన్నారు.

